దశ
నిజం.. నిర్భయంగా..

చరిత్రలో ఈ రోజు

1897: భారత స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు జననం (మ.1924).(చిత్రంలో)
1898: రెండుసార్లు భారతదేశ ఆపద్ధర్మ ప్రధానిగా పనిచేసిన గుర్జారీలాల్ నందా జననం (మ.1998).
1902: భారతీయ తత్వవేత్త స్వామి వివేకానంద మరణం (జ.1863).
1933: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 15వ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జననం (మ.2021).
1946: తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య మరణం (జ.1927).
1963: భారత జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య మరణం (జ.1876).
1970: నక్సల్బరీ, శ్రీకాకుళము లలో జరిగిన సాయుధ రైతాంగ పోరాటాల స్ఫూర్తితో విరసం (విప్లవ రచయిత సంఘం) ఏర్పడింది.
1871: వాక్యూమ్ క్లీనర్ సృష్టికర్త హుబెర్ట్ సెసిల్ బూత్ జననం (మ.1955).
1947: వంగవీటి మోహన రంగ జననం (మ,1988).

02
శుక్రవారం
4-7-2025
WWW.DASHANEWS.COM

బ్రతుకు సు(బి)నామి

బ్రతుకు సు(బ)నామిలో
గెలుపు ఓటమి సహజం
నిలదొక్కుకొనే వారున్నారు
పడిపోయేవారున్నారు

నీ జన్మను గెలుపనుకో
చావును ఓటమని భావించుకో
చిన్న తనం గుర్తుచేసుకో
సంబరమనిపిస్తుంది
ముసలితనాన్ని ఊహించుకో
అంధకారం కనబడుతుంది

పుట్టినవారు మరణించక
తప్పదుకదా,
సంపాదించినది వెంట రాదని
తెలుసుకదా
మరి ఆరాటం, ఆర్భాటం దేనికి
ఆధిపత్యం ఎందుకు

కోరికలు లేకుండా ఉన్నపుడు
ఏమాత్రం స్వార్థంలేనపుడు
అసూయ, ద్వేషం కానరానపుడు
అందరు సమానమనుకున్నపుడు
అది గెలుపనుకో

దంపతులుగా సుఖపడనపుడు
సంతానాన్ని
అదుపుచేయనపుడు,
కన్నవారిని సాదుకోలేనపుడు
సమాజాన్ని ఉద్ధరించలేనపుడు
దాన్ని ఓటమనుకో

జీవితం అనే ప్రయాణంలో
మనిషి ఒక బాటసారి
కదిలి సాగుచుంటాడు
ఉపద్రవంవచ్చి ఆగుచుంటాడు
చివరికి చిత్ర పటమై
గోడకు వేలాడుచుంటాడు

రచన:
కడెం. ధనంజయ, చిత్తలూర్

చిన్నారుల సంరక్షణ ధ్యేయంగా ఆపరేషన్ ముస్కాన్ సాగాలి

❖ *ఆపరేషన్ ముస్కాన్ లో సమన్వయంతో కలిసి పనిచేయాలి: జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి.*

దశ, హైద్రాబాద్ : చిన్నారుల సంరక్షణ ధ్యేయంగా ఆపరేషన్ ముస్కాన్ సాగాలని జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలోని బాల కార్మికులు, చిన్నపిల్లలచే బిక్షాటన, వెట్టిచాకిరీల నుంచి చిన్నారుల కు విముక్తి కల్పించి, పునరావాస కేంద్రాలలో రక్షణ కల్పించడమే ముస్కాన్ ఆపరేషన్(11) ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ సూచించారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల కార్మికులను , వెట్టి చాకిరి, భిక్షాటన భిక్ష చేసే చిన్నారులను గుర్తించి పునరావాస కేంద్రాలకు తరలించి వారి ఆరోగ్య పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని తెలిపారు.

బాల కార్మికులు, అనాధ పిల్లలు, భిక్షాటన వెట్టిచాకిరీ చిన్నారులు లేని జిల్లా గా నిలిపేందుకు ప్రతి ఒక్కరు కష్ట పడి పనిచేయాలని అన్నారు. గతంలో ఆపరేషన్ ముస్కాన్ ద్వారా కనుగొన్న చిన్నారుల భవిష్యత్తు కోసం చేపడుతున్న ప్రగతిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా సంక్షేమ అధికారి అక్కేశ్వరరావు వివరించారు. జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమం విజయవంతం అవ్వటానికి పోలీస్, రెవెన్యూ, కార్మిక శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఇతర స్వచ్ఛంద సంస్థల తో ఆపరేషన్ ముస్కాన్ (11) పై డిసిపి లావణ్య, అదనపు కలెక్టర్ కదిరవన్ పలని తో కలసి ఆపరేషన్ ముస్కాన్ (11)లో చేపట్టవలసిన విధి విధానాలు, చర్యలపై సమీక్షించారు . ఈనెల 30వ వరకు ఆపరేషన్ ముస్కాన్ కొనసాగుతుందని, ఇందుకు జిల్లాలో 25 బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో సిడబ్ల్యుసి చైర్మన్ శైలజ, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. వెంకటి, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ బి. జాసన్ , డి ఈ ఓ రోహిణి, డీసీపీ ఓ శ్రీనివాస్, తాసిల్దార్లు,జిల్లాలోని పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ కార్డుల దరఖాస్తులకు అనూహ్య స్పందన

❖ *ఎప్పటికప్పుడు వెరిఫై చేస్తూ ముందుకు వెళ్తున్న అధికారులు.*
❖ *ప్రత్యేక టీం లతో ఎంక్వయిరీలు : అబ్దుల్లాపూర్ ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి.*

దశ, అబ్దుల్లాపూర్మెట్: రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలో రేషన్ కార్డుల ప్రక్రియ జోరుగా కొనసాగుతోంది. రేషన్ కార్డుల కోసం లబ్ధిదారుల నుంచి అనూహ్య స్పందన కలుగుతోంది. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులతోపాటు మీ సేవలో సైతం రేషన్ కార్డుల దరఖాస్తులను దరఖాస్తు చేసుకుంటున్నారు. ప్రజా పాలనలో 14 వేల పై చిలుకు రేషన్ కార్డులు దరఖాస్తు రాగా మీ సేవ నుంచి సైతం 2000 వరకు వచ్చినట్లు సమాచారం. కాగా మండలం పరిధిలోని మున్సిపాలిటీలలో కూడా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తూ ఆయా కార్యాలయంలో కూడా ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను పరిశీలిస్తు ముందుకు వెళ్తున్నామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో రేషన్ కార్డుల దరఖాస్తుకు ప్రజల నుంచి స్పందన లభిస్తుంది. ఈ ప్రక్రియ మండల రెవెన్యూ కార్యాలయాల్లో ఏమాత్రం ఆలస్యం లేకుండా అధికారులు, సిబ్బంది పూర్తి చేస్తున్నారు.

నిరంతర ప్రక్రియ : ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి

మండల పరిధిలో రేషన్ కార్డులు దరఖాస్తుల ప్రక్రియ నిరంతరంగా సాగుతూ ఉందని ప్రత్యేకంగా కట్ ఆఫ్ డే టైం లేదని ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి తెలిపారు. ప్రజా పాలనలో 14 వేల దరఖాస్తులు రాగా మీ సేవలో సైతం దరఖాస్తులు పెద్ద ఎత్తున వస్తున్నాయి. ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రక్రియ పూర్తి చేస్తే ప్రజలకు సహకరిస్తున్నాం. మధ్యవర్తులను నమ్మి మోసపోకుండా నేరుగా ప్రభుత్వ అధికారులను సిబ్బందిని సంప్రదించి రేషన్ కార్డులు వివరాలను తెలుసుకోవచ్చని సూచించారు.

బొగ్గారపు శరత్ చంద్ర ఆధ్వర్యంలో ఉచిత పుస్తకాలు పంపిణి

దశ, ఎల్బీ నగర్ :కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొగ్గారపు శరత్ చంద్ర ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ ఇందిరా నగర్ లోని ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో ఉచిత పుస్తకాలు పంపిణి చేశారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిధులుగాఎంఎల్సి బొగ్గారపు దయానంద్ గుప్తా, టిజిఆర్డిసి చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి హాజరై విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేశారు. పాఠశాల భవన నిర్మాణం పనులను మధ్యలోనే నిలిపివేశారని ఉపాధ్యాయులు, స్థానిక కాంగ్రెస్ నేతలు దయానంద్ గుప్తా, రాంరెడ్డి ద్రుష్టికి తీసుకొని వెళ్లగా... ప్రభుత్వం ద్రుష్టికి సమస్యను తీసుకొని వెళ్లి నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చేస్తామని వారు హామీ ఇచ్చారు. ప్రతి సంవత్సరం 50 వేల పుస్తకాలు పంపిణి చేస్తున్న శరత్ చంద్రను

అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సురేందర్ రెడ్డి, శశిదర్ రెడ్డి, వెంకటేష్ చారి, రవి కేశవ్ నాయుడు, చిన్నా గౌడ్, చరణ్, అరుణ్, విజయ రంగ, బంటి తదితరులు పాల్గొన్నారు.

రక్తం అందక బాలింత మృతి

దశ, హైదరాబాద్: మలక్పేట్ ఏరియాలో విషాద ఘటన కలకలం రేపుతోంది. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నెమలిక అనే గర్భిణి పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. తరువాత ఆమె ఆరోగ్య పరిస్థితి విషమించడంతో అత్యవసరంగా రక్తం అవసరమైంది. అయితే ఆసుపత్రిలో అందుబాటులో బ్లడ్ బ్యాంక్ లేకపోవడం, వెంటనే రక్తం అందించలేకపోవడం, వైద్య సహాయం ఆలస్యం కావడం వలన నెమలిక మృతి చెందారు. బ్లడ్ కోసం కోఠి మెటర్నిటి ఆసుపత్రికి బాలింతను తరలించిన సకాలంలో వైద్యం అందక మృతి చెందడం జరిగింది. ఈ హఠాన్మరణంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. తాము నమ్మిన ప్రభుత్వ వ్యవస్థ చేతుల్లోనే ప్రాణాలు పోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

స్కూలు బస్సులు, ఆటోలపై ట్రాఫిక్ పోలీసుల ఫోకస్

దశ, హైదరాబాద్: సంతోష్ నగర్ ట్రాఫిక్ పోలీసుల స్కూల్ బస్సులు, వ్యాన్లు.ఆటోలపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు ట్రాఫిక్ పోలీసులు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న బస్సులు, ఆటోలు, వాటిని నడుపుతున్న డ్రైవర్లను నియంత్రించేందుకు ఐ ఎస్ సద న్ చౌరస్తాలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. మద్యం సేవించి పాఠశాల బస్సులు. వ్యాన్ లు.ఆటో లను నడిపే డ్రైవర్లపై ప్రత్యేక దృష్టి సారించారు. పిల్లల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టేలా మద్యం సేవించి వాహనాలు నడిపే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ అసిఫ్ తెలిపారు. పరిమితికి మించి పిల్లలను వాహనాల లో తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ప్లాస్టిక్‌కు గుడ్‌బై చెబుదాం

❖ **మున్సిపల్ కమిషనర్ హన్మంతరెడ్డి**
❖ **అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు**

దశ, సూర్యాపేట: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, ప్రత్యామ్నాయంగా వస్త్ర సంచులను వినియోగించాలని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ సిహెచ్. హన్మంతరెడ్డి సూచించారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ సంచుల నివారణ దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ 100 రోజుల కార్యచరణలో భాగంగా తాళ్లగడ్డ 29వ వార్డులో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్లాస్టిక్ భయంకరమైన వాతావరణ ముప్పుగా మారిందని, ప్రతి ఒక్కరూ ఆపై జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ హనుమంత్‌రెడ్డి స్థానికులకు క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం కృషి చేస్తున్న గ్రీన్ క్లబ్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు ముప్పారపు నరేందర్, టెర్రస్ గార్డెన్ అసోసియేషన్ నిర్వాహకులు నల్లపాటి మమతా శ్రీకాంత్‌ను ఘనంగా సన్మానించారు. సూర్యాపేట పట్టణ ప్రజలందరూ ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఈ సత్యారావు, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత, మాజీ కౌన్సిలర్ ఆనంతుల యాదగిరి, గ్రీన్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు మిరియాల వెంకటేశ్వర్లు, జవాన్ వేణు, ఆర్పీలు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సనత్ నగర్లో ఫ్రిజ్ పేలుడు

❖ **ఇల్లు దగ్ధం.. తలసాని ఆర్థిక సహాయం ప్రకటన**

దశ, హైదరాబాద్: సనత్ నగర్లోని రాజరాజేశ్వరి నగర్లో ఓ ఇంట్లో ఫ్రిజ్ పేలి, భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదం జరిగిన ఇంటిని మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సందర్శించారు. బాధితులను పరామర్శించిన అనంతరం, వారికి తక్షణ ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రకటించారు. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది.

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన వెలిమినేడు(సుర్కంటి గూడెం) గ్రామానికి చెందిన ట్రాక్టర్ ఓనర్ సుర్కంటి ప్రతాప్ రెడ్డి కుటుంబాన్ని వెలిమినేడు-ట్రాక్టర్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు కలిసి ఓదార్చారు. అనంతరం 1,22,000/- రూ!!* ఆర్థిక సహాయాన్ని అందించారు. . ఈ కార్యక్రమంలో బుట్టి పురుషోత్తం, కూరాకుల కృష్ణ, కాటం సత్తయ్య, ఆరూరి శ్రీశైలం, గుండె పూరి చంద్రయ్య, కందాటి భాస్కర్ రెడ్డి, నోముల రామకుమార్, ఆరూరి జానయ్య, వరికుప్పల వెంకటేష్, బద్దుల శేఖర్, కొండల్, మేడి నరసింహ తదితరులు ఉన్నారు. -(దశ, చిట్యాల)

సిగాచి ఘటన..

❖ *ఆచూకీ తెలియని కార్మికుల బంధువుల ఆందోళన*

దశ, సంగారెడ్డి: పటాన్ చెరు మండలం పాశమైలారం పారిశ్రామిక వాడలోని సిగాచి కెమికల్ కంపెనీ లో జరిగిన ఘటనలో మరణించిన వారిలో కొందరి ఆచూకీ తెలియలేదని వారి బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తూ కంపెనీ వద్ద బైఠాయించారు. ఎన్నిరోజులైన సరే వాళ్లు దొరికే వరకు ఇక్కడే ఉంటామని ఆందోళనకి దిగారు. పోలీసులు ప్రమాదంలో ఆచూకీ లభించని వారికోసమే ఇక్కడ అందరం పనిచేస్తున్నామని సర్ది చెప్పారు. పోలీసుల కాలుపై పడి తమ కుమారుడు చూపించమని వేడుకున్నారు.